'శైలి ప్రచురణలు' మీ ప్రగతికి సోపానాలు...!

# రొమాంటిక్ సీక్రెట్స్

నవతరం ప్రేమికులకు మాత్రమే...!




శైలి

# రొమాంటిక్ సీక్రెట్స్

శైలి

# ప్రేమ ఊహలు

యువతీయువకులను హెచ్చుగా బాంధించేది ప్రేమ వ్యవహారాలు. వారు కాలేజీలకు వెళ్ళేది చదువుకుందుకు మాత్రమేనని భావించడం మనం చేసే పొరపాటు.వారికి అక్కడ స్నేహితులతో కాలక్షేపం జరుగుతూ వుంటుంది. వారికి ఇంటి బాధ్యతలు ఏవీ ఉండవు.టీచర్లు చెప్పింది వింటే వింటారు లేకపోతే పురాణ కాలక్షేపమే! 'టీన్స్ ఆర్ డేంజరెస్' అన్నారు కదా.వారి యవ్వన ప్రవాహానికి అడ్డుకడుతూ వుండాలి. లేకపోతే పుప్పొంగి పొరలి వారి జీవితాలనే తారుమారు చేస్తుంది. ముఖ్యంగా 18 నుండి 22 మధ్య వయస్సులో వారికి వివాహ విషయమైన ఆలోచనలు బాగా వుంటాయి. కుల మత విచక్షలు పాటించకుండి ప్రేమలో పడతారు. విచ్చలవిడిగా ప్రవర్తిస్తారు. పెద్దలకు తెలియకుండా ఎన్నో కార్యక్రమాలను చేబడుతూ వుంటారు. వాటి దుష్ఫలితాలను,చేదు అనుభావాలను భరిస్తూ వుంటారు. వారిని సకాలంలో ,సమయస్ఫూర్తితో,సహనంతో, సహృద యంతో సునిశితమైన సలహాలతో వారిని మంచి దారికి మళ్ళించాలి. కాకపోతే బండి పట్టాలు తప్పే ప్రమాదం వుంది. ప్రేమకూ,పెళ్ళికీ ఇది వయస్సు కాదని వారికి నచ్చచెప్పాలి,వారిని ఒప్పించాలి.

# ప్రేమ ఎంత మధురం

యవ్వనదశలో స్నేహం తర్వాత ముఖ్యమైనది ప్రేమ. స్నేహం ఎవరితోనైనా చేస్తారు. ప్రేమించడం యువతీయువకుల మధ్యనే సాధ్యపడుతుంది. ఆపోజిట్ సెక్స్‌కు సంబంధించిన ఆకర్షణ ,కోరిక బలీయంగి మారి ప్రేమగా పరిణామం చెందుతుంది. ప్రతివాళ్ళు పుట్టినప్పటినుండే ప్రేమించడం ప్రారంభిస్తారు. అది సర్వజనీనకమైన ప్రేమ. తల్లిని,తండ్రిని,దగ్గర బంధువులను స్కూల్లో స్నేహితులను ,అన్నదమ్ములను అక్కచెల్లెళ్ళను ప్రేమిస్తారు. కాని,యవ్వనదశలో ఆపోజిట్ సెక్స్ మనుషుల మధ్య అంకురించే ప్రేమ అలాంటిది కాదు. ఈ ప్రేమలో వయసు,మనస్సు ,అందం,ఆలోచన స్వభావం,ప్రవర్తన, హాబీలు ప్రాముఖ్యత వహస్తాయి. ఓ యువకుడు, ఓయువతిపట్ల ఆకర్షితుడైనా,ఓయువతి, ఓ యువకుడిని ప్రేమిస్తున్నా ఎదుటివారిలో తమకు నచ్చిని గుణం ఏదో ఇదమిద్దంగా ఎవరూ చెప్పలేరు. కొందరు ఒకరినొకరు చూడగానే ప్రేమలో పడతారు. ఆకర్షించే అద్భుతమైన సౌందర్యము వున్నపుడు ఇది జరుగుతుంది. కాని కొందరు పరిచయం కలిగి. కాలక్రమేణా ఒకరి మీద ఒకరు ప్రేమను పెంచుకుంటారు. ఇక్కడ అందానికి కాక ప్రవర్తనకు తెలివితేటలకు భావసారూప్యానికి ఎక్కువ ప్రాధాన్యత యివ్వబడుతుంది. ప్రేమ హృదయాను ఎలా కదిలిస్తుందో,దాని ప్రభావం జీవితంలో ఎలాంటి మార్పులను తెస్తుందో తెలుసుకుందాం!

# ప్రేమంటే కామం కాదు

అయితే ప్రేమ అంటే ప్రేమించిన అమ్మాయి నుంచి సెక్స్ కోరడం కాదు. ప్రేమకు పరస్పర ఆరాధనతో పాటు పరస్పర గౌరవం కూడా చాలా ముఖ్యమైన అంశంగా టీనేజర్లు గుర్తించాలి. ఒకరు ఎక్కువ,ఒకరు తక్కువ అనే భావనకు కూడా ప్రేమలో తావు వుండకూడదు. ప్రేమించిన అమ్మాయితో సెక్స్‌సుఖం వాంఛించడం జరిగితే నిస్సందేహంగా అది నిజమైన ప్రేమ కాదనీ, కేవలం శారీరకమైన వాంఛ మాత్రమే అనీ చెప్పవచ్చు. పరస్పర సాన్నిహిత్యం పెరిగి ప్రియురాలు జతకట్టడానికి అభ్యంతర పెట్టకపోవచ్చు అది వేరే విషయం.

సహజంగా టీనేజర్లలో కాల్పనిక స్వభావం వుంటుంది. అనేక సందర్భాలలో దానికి వాస్తవ జీవితంలో పునాదులు లేకపోవడంకూడా జరుగుతుంటుంది.సినిమాల్లో హీరోల ఫైటింగులు,సచ్ఛీలత,ధీరోదాత్త ప్రవర్తన,సంపదల్ని సునాయాసంగా కాలదన్ని ఆదర్శాల గురించి ప్రసంగాలు దంచడం వంటివి చూసి టీనేజర్లు వాళ్ళపట్ల అభిమానం పెంచుకుంటారు.ఆరాధిస్తుంటారు. అంతటితో ఆగక అభిమాన సంఘాలు పెడుతుంటారు. పైగా తమ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Romantic+Secrets**

* * *